శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

దేవాదాయధర్మాదాయశాఖ చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు

స్వయంభువు దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన

# శ్రీ దుర్గానాగేశ్వర స్వామివారి దేవస్థానం

## పెదకళ్ళేపల్లి

మోపిదేవి మండలం,
కృష్ణాజిల్లా.
ఫోన్ : 08671 - 275230.



ది.24-2-2017 శుక్రవారం
రాత్రి 7 గంటలకు "జగజ్యోతి"
రాత్రి 2 గంటలకు
శ్రీస్వామివారి "కళ్యాణం"

ది. 25-2-2017 శనివారం
రాత్రి 8 గంటలకు
శ్రీ స్వామివారి
"రథోత్సవం"

మహాశివరాత్రి సందర్భంగా ది. 21-2-2017 నుండి ది. 1-3-2017 వరకు

**శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు**


ఆలయ ప్రాంగణము

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు





శ్లోకం ॥ వన్దారు జనమన్ధారం - భక్తానామ పవిర్గధం ।
ఆపన్నార్తి ప్రశమనం - దుర్గానాగేశ్వరం భజే ॥

# భక్త మహాశయులారా !

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ దుర్ముఖినామ సంవత్సర మాఘబహుళ దశమి జయవారం అనగా ది. **21-2-2017** నుండి ఫాల్గుణ శుద్ధచవితి బుధవారం అనగా ది. **1-03-2017** వరకు పెదకళ్లేపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ మదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులైన **శ్రీ దుర్గాపార్వతీ సహిత నాగేశ్వరస్వామి వారి వార్షిక "దివ్య లీలా కళ్యాణమహోత్సవములు"** జరుగును. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక ఉత్సవములు మరియు ఆగమాది క్రతువులు, సంగీత, నాటక, హరికథ, భజన, పురాణ కార్యక్రమములు జరుగును. కావున భక్తులు, బంధుమిత్రసపరివార సమేతముగా విచ్చేసి శ్రీ స్వామివారిని, శ్రీ అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి, శ్రీ స్వామివారి మరియు శ్రీ అమ్మవార్ల కృపకు అనుగ్రహపాత్రులై తరించగోరుచున్నాము.

శ్రీ స్వామివారి సేవలో...

**ఆనువంశిక ధర్మకర్తలు**
(చల్లపల్లి రాజావారి వంశీయులు)



**ఎమ్.శారదాకుమారి**
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారిణి
మరియు
అర్చక,ఆలయ సిబ్బంది

# శ్రీ కదళీపుర క్షేత్ర మహత్యము

పెదకళ్ళేపల్లి గ్రామము కృష్ణాజిల్లా, మోపిదేవి మండలంలో కృష్ణానది తీరానగల పవిత్ర శైవపుణ్యక్షేత్రాలలోనొకటి. ఈ క్షేత్రమునకు రంభాపురమనియు, నాగేశ్వరక్షేత్రమగుటచే కర్కోటక క్షేత్రమనియు కూడా పేర్లు కలవు. ఈ క్షేత్రమందు కశ్యప ప్రజాపతి పుత్రులగు కర్కోటక, వాసుకి, తక్షక మొదలగు అష్టఫణిరాజులు తమ తల్లి శాపవిముక్తికై శిలావేదిక నిర్మించి, ఆచ్ఛాదనగా కదళీ తరువులు బారులుగా గొల్పి దీనికి ఈశాన్య భాగమున నొక సరోవరము త్రవ్వి ఆ జలముచే శివుని అభిషేకించి పూజింపగా స్వామి ప్రత్యక్షమయ్యెను. అంత వారు కంగారుగా 'కదళీ కదళీ' అను కేకలు వేసిరి. నేను ఉద్భవించు సమయమున మీరు వేసిన ఈ కదళీ, కదళీ అను కేకలతో ఈ క్షేత్రము "కదళీపురము"గా ప్రసిద్ధి చెందును. అని చెప్పి స్వామి అంతర్ధానమయ్యెను. ఆనాటి నుండి కాలక్రమేణా యీ క్షేత్రము "కళ్ళేపల్లి"గా నామాంతరము చెందినది. ఈ క్షేత్ర మహత్మము అగస్త్య మహర్షి శ్రీరామచంద్రునకు చెప్పినట్లు పద్మపురాణమందుగలదు. దీనిని దక్షిణ కాశీగా కూడా పిలుస్తారు. అక్కడ విశ్వేశ్వరుని వలె నిటక్షేత్రస్తుడు నాగేశ్వరస్వామి అక్కడ క్షేత్రపాలకుడు బిందు మాధవుడైన యిక్కడ క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాలస్వామి మరియు క్షేత్రజ్ఞుడు కాలభైరవస్వామి. ఇది కదళీవనం. అది నందనవనం. అక్కడగల సరస్సు "మణికర్ణికాకుండము". ఇక్కడి తటాకము నాగసరోవరము. అందువల్ల యీ క్షేత్రాన్ని దక్షిణ కాశీగా పిలుస్తారు.

ఈ ఆలయ ప్రాంగణమునందు శ్రీ పార్వతీ, శ్రీ దుర్గా, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీ కాలభైరవ, నవగ్రహ ఆలయములు కలవు. సింహవాహనముపై ఉన్న పంచముఖ గణపతి ఈ ఆలయమునందు ఉండుట మరొక విశేషము. ఆలయ ముందు భాగమందు అయిదు అంతస్థుల రాజగోపురముగలదు. ఆలయం లోపల 16 స్థంభములు కల్గిన శ్రీ స్వామివారి కళ్యాణ మండపము, యాగశాల, వాహనశాల కలవు. యాత్రికుల సౌకర్యార్థం శ్రీ కనకదుర్గా కళ్యాణమండపము నూతనముగా నిర్మింపబడినది. త్రాగునీటి సౌకర్యము, విద్యుత్ సౌకర్యములు కలవు. యాత్రికులు ముందుగా ఈ ఆలయంలోని "సత్యస్థంబము"ను చారిత్రక శిలాస్థంబమును దర్శించి ఆ తర్వాతనే శ్రీ స్వామివార్లను దర్శించుట యిక్కడి ఆచారము.

శాసనములు ఆధారముగా క్రీ॥శ॥ 1292లో ఈ ఆలయం సోమశివాచార్యులచే నిర్మింపబడి, క్రీ॥శ॥ 1782లో చల్లపల్లి ప్రభువులైన శ్రీ రాజా యార్లగడ్డ కోదండరామన్న ప్రభువుచే ప్రాకారాదులు కట్టబడినట్లు తెలియజేయుచున్నది. నేటికి ఈ ఆలయమునకు చల్లపల్లి ప్రభువులే ధర్మకర్తలుగా ఉన్నారు. మహాశివరాత్రికి శ్రీ స్వామివారి కళ్యాణమహోత్సవము జరుపబడును. ఈ మహాశివరాత్రి పుణ్యదినములలో భక్తులు శ్రీ స్వామివారిని, శ్రీ అమ్మవార్లను దర్శించి శ్రీ దుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామివారి కరుణా కటాక్ష వీక్షణములకు పాత్రులు కాగలరు.

**కదళీ పురవాసాయ - కైలాసాగ్ర నివాసినే**
**పార్వతీ ప్రాణనాధాయ - నాగేశ్వరాయ మంగళం**



# శ్రీ స్వామివారి

# కళ్యాణఉత్సవ వైదిక కార్యక్రమములు



**ది. 21-2-2017** మాఘ బహుళ దశమి జయవారం ఉదయం 10 గంటలకు

## “శ్రీ స్వామి వారిని పెండ్లికుమారుని చేయుట”

నూతన వస్త్రములు సమర్పించుట, తీర్థప్రసాదవినియోగము.

రాత్రి **8-00** గంటలకు : యాగశాల ప్రవేశము, విఘ్నేశ్వరపూజ, అంకురార్పణ, రక్షాబంధన, దీక్షావస్త్రధారణ, నవగ్రహ మండప ఆరాధన, వాస్తుహోమము, ధ్వజారోహణ, నంది ముద్దలు, బలిహరణ, తెల్లవారుఝామున రాజాధిరాజముపై **“గ్రామోత్సవం”**

**ది. 22-2-2017** మాఘబహుళ ఏకాదశి బుధవారం

ఉదయం **8-00** గంటలకు : నిత్యబలిహరణ

రాత్రి **8-00** గంటలకు : నిత్యబలిహరణ

రాత్రి **9-00** గంటలకు : శ్రీ స్వామివారు రాజాధిరాజముపై **“గ్రామోత్సవం”**

**ది.23-2-2017 మాఘబహుళ ద్వాదశి గురువారం**

ఉదయం **8-00** గంటలకు : నిత్యబలిహరణ

రాత్రి **8-00** గంటలకు : నిత్యబలిహరణ

రాత్రి **9-00** గంటలకు : శ్రీ స్వామివారిని **శేషవాహనముపై గ్రామోత్సవం**

**ది. 24-2-2017 మాఘబహుళ త్రయోదశి, తత్కాల చతుర్థశి శుక్రవారం "మహాశివరాత్రి"**

ఉదయం **2-00** గంటలకు : శ్రీ స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పూజలు, శ్రీఅమ్మవార్లకు సహస్రనామార్చనలు జరుపబడును,

ఉదయం **4-00** గం॥లనుండి : **శ్రీస్వామి,అమ్మవార్ల దర్శనము**

ఉదయం **8-00** గంటలకు : నిత్యబలిహరణ

రాత్రి గం॥ **7-00** లకు : **"జగజ్యోతి" కార్యక్రమము**

రాత్రి **9-00** గంటలకు : నిత్యబలిహరణ

రాత్రి **1-00** గంటలకు : శ్రీ స్వామివారి **"ఎదురుకోలు ఉత్సవము"**

రాత్రి **2-00** గంటలకు : శ్రీ స్వామి వారి **"దివ్యలీలా కళ్యాణమహోత్సవము"**

(శ్రీ స్వామివారి కళ్యాణములో పాల్గొనదలచిన దంపతులు ముందుగా దేవస్థానం వారిని సంప్రదించి రూ.1116/- చెల్లించి పేరు నమోదు చేయించుకోవలెను)

తె॥ఝా॥ **5-00** గంటలకు : శ్రీ స్వామివారు, శ్రీ అమ్మవార్ల **"నందివాహనం పై గ్రామోత్సవం"**

**ది. 25-2-2017 తత్కాల చతుర్దశి మాఘబహుళ అమావాస్య శనివారం**

ఉదయం గం॥ **8-00** లకు : నిత్యబలిహరణ.

రాత్రి గం॥ **7-00** లకు : నిత్యబలిహరణ.

రాత్రి గం॥ **8-00** లకు : **"శ్రీ స్వామివారి రథోత్సవము"**

**ది. 26-2-2017 ఫాల్గుణ శుద్ధ పాడ్యమి ఆదివారం**

ఉదయం : గం॥ **8-00** లకు నిత్యబలిహరణ.

గం॥ **10-00** లకు చూర్ణోత్సవము, అవభృథోత్సవము, త్రిశూలస్నానం **"వసంతోత్సవం"**

గం॥ **11-00** లకు పూర్ణాహుతి

గం॥ **12-00** లకు **శ్రీ స్వామివారి గ్రామోత్సవం** (రాజాధిరాజము)

రాత్రి : గం॥ **8-00** లకు నిత్యబలిహరణ.

గం॥ **9-00** లకు **శ్రీ స్వామివారి గ్రామోత్సవం,** (గజవాహనము) **పారువేట, శమీపూజ**

గం॥ **12-00** లకు ధ్వజ అవరోహణ కార్యక్రమము

**ది. 27-2-2017 ఫాల్గుణ శుద్ధ విదియ సోమవారం**

రాత్రి : గం॥ **8-00** లకు ద్వాదశ ప్రదక్షిణలు

గం॥ **9-00** లకు **"పుష్పశయ్యాలంకృత పవళింపు సేవ"**

**ది. 28-2-2017 ఫాల్గుణ శుద్ధ తదియ మంగళవారం**

రాత్రి : గం॥ **8-00** లకు ద్వాదశ ప్రదక్షిణలు

గం॥ **9-00** లకు **"పుష్పశయ్యాలంకృత పవళింపు సేవ"**


**ది. 1-3-2017 ఫాల్గుణ శుద్ధ చవితి బుధవారం**

రాత్రి : గం॥ **8-00** లకు ద్వాదశ ప్రదక్షిణలు

గం॥ **9-00** లకు **"పుష్పశయ్యాలంకృత పవళింపు సేవ"**



# భక్తి వినోద కార్యక్రమములు



**ది. 21-2-2017** **జయవారం**

ఉ॥ 8-00 గంటలకు : శ్రీ దుర్గానాగేశ్వరభక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : అంగలకుదుటి వెంకటేశ్వరరావు

ఉ॥ 10-00 గంటలకు : శ్రీ నాగసాయి మహిళా భక్తసమాజం, భోగిరెడ్డిపల్లి. ఆర్గనైజరు : తలుపుల వెంకటలక్ష్మి

మ॥ 12-00 గంటలకు : శ్రీ వేణుగోపాల భక్తసమాజం, చినయాదర. ఆర్గనైజరు : అనిశెట్టి శివలింగయ్య

మ॥ 1-00 గంటలకు : శ్రీ భ్రమరాంబ భక్తసమాజం, భోగిరెడ్డిపల్లి. ఆర్గనైజరు : ఎ.శివజ్యోతి

మ॥ 2-00 గంటలకు : శ్రీ బాలత్రిపురసుందరీ భక్తసమాజం, లక్ష్మీపురం. ఆర్గనైజరు : కె.త్రిపురాంబ

సా॥ 5-00 గంటలకు : నాగరాజా మహిళా భక్తసమాజం, భోగిరెడ్డిపల్లి. ఆర్గనైజరు : పి.వెంకటేశ్వరమ్మ

సా॥ 6-00 గంటలకు : శ్రీ అభయ ఆంజనేయ మహిళా భక్తసమాజం, గొల్లపాలెం. ఆర్గనైజరు : జి.సావిత్రి

రా॥ 7-00 గంటలకు : సీతారామ భక్తసమాజం, మందమరక గొల్లపాలెం. ఆర్గనైజరు : కె.నాంచారమ్మ

రా॥ 8-00 గంటలకు : గోపీకృష్ణ భక్తసమాజం, చింతలమడ. ఆర్గనైజరు : బి.కోటేశ్వరరావు

**ది. 22-2-2017** **బుధవారం**

ఉ॥ 8-00 గం॥లకు : శ్రీ అద్దంకి నాంచారమ్మ భక్తసమాజం, విశ్వనాధపల్లి. ఆర్గనైజరు : విజయసారథి

ఉ॥ 9-00 గం॥లకు : శ్రీ సీతారామ భక్తసమాజం, బోళ్ళపాడు. ఆర్గనైజరు : బి.వెంకటేశ్వరమ్మ

ఉ॥ 10-00 గం॥లకు : శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర భక్తసమాజం, మంగళాపురం. ఆర్గనైజరు : పి.పాప

ఉ॥ 11-00 గం॥లకు : శ్రీ నాగసాయి భక్తసమాజం, కొడాలి. ఆర్గనైజరు : చిట్టూరి వెంకటేశ్వరమ్మ

## ది. 22-2-2017 బుధవారం

మ॥ 12-00 గం॥లకు : సీతారామ భక్తసమాజం, మోపిదేవి. ఆర్గనైజరు : ఎమ్.భాగ్యలక్ష్మి
మ॥ 1-00 గంటలకు : శ్రీ గంగాభవాని భక్తసమాజం, పుచ్చగడ్డ. ఆర్గనైజరు : కె.నాగమ్మ
మ॥ 3-00 గంటలకు : శివకాళీకృష్ణ భక్తసమాజం, మెళ్ళమర్రు. ఆర్గనైజరు : డి.నాగజ్యోతి
సా॥ 4-00 గంటలకు : శ్రీ అభయఆంజనేయ భక్తసమాజం,మల్లాయిచిట్టూరు.ఆర్గనైజరు : ఎస్.వి.వెంకటేశ్వరరావు
సా॥ 5-00 గంటలకు : శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర మురళీ భక్తసమాజం, మోపిదేవి. ఆర్గనైజరు: యార్లగడ్డ వజ్రం
సా॥ 6-00 గంటలకు : కాళీకృష్ణ భక్తసమాజం, పుచ్చగడ్డ. ఆర్గనైజరు: డి.పద్మ
రా॥ 7-00 గంటలకు : సీతారామ భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : బాషా లక్ష్మి
రా॥ 8-00 గంటలకు : అభయ ఆంజనేయ భక్తసమాజం, జీలగలదిండి. ఆర్గనైజర్ : ఎమ్.పార్వతి
రా॥ 9-00 గంటలకు : మాచవరం భక్తసమాజం, మాచవరం. ఆర్గనైజర్ : అప్పికట్ల నాగమణి

## ది. 23-2-2017 గురువారం

ఉ॥ 8-00 గంటలకు : శ్రీ రాజరాజేశ్వరి భక్త సమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : నర్రా ప్రమీలారాణి
ఉ॥ 9-00 గంటలకు : శ్రీ దుర్గానాగేశ్వర భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : బి.నాగరాజు
ఉ॥ 10-00 గంటలకు : సీతారామ భక్తసమాజం, మంగళాపురం. ఆర్గనైజరు : దాలిపర్తి సీతమ్మ
ఉ॥ 11-00 గంటలకు : శ్రీ మురళీకృష్ణ భక్తసమాజం, పెదప్రోలు. ఆర్గనైజరు : కె.దుర్గానాగేశ్వరమ్మ
మ॥12-00 గంటలకు : సీతారామ భక్తసమాజం, కోడూరు పోట్రుమీద. ఆర్గనైజరు : ఉప్పాల సీతామహాలక్ష్మి
మ॥ 1-00 గంటలకు : రామపండరి భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : ఆకుశెట్టి సుబ్రహ్మణ్యం
మ॥ 2-00 గంటలకు : రాధాకృష్ణ సుందర భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : జి.వెంకటేశ్వరమ్మ
మ॥ 3-00 గంటలకు : సీతారామ భక్తసమాజం, మల్లాయిచిట్టూరు. ఆర్గనైజరు : ఎమ్.వెంకటేశ్వరరావు
సా॥ 3-30 గంటలకు : కనకదుర్గ భక్తసమాజం, వెంకటాపురం. ఆర్గనైజరు: కందుల వెంకటేశ్వరమ్మ
సా॥ 4-00 గంటలకు : సీతారామ భక్తసమాజం, కోసూరివారిపాలెం. ఆర్గనైజరు: సనకా కోటేశ్వరరావు

## ది. 23-2-2017 గురువారం

సా॥ 4-30 గంటలకు : శ్రీ దుర్గానాగేశ్వర భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు: గోళ్ళ సత్యం
సా॥ 5-00 గంటలకు : శ్రీ వెంకటసాయి భక్తసమాజం, రామానగరం. ఆర్గనైజరు: వీరంకి బేబిసరోజిని
సా॥ 5-30 గంటలకు : దుర్గాభవాని భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు: అన్నపురెడ్డి రమణ
సా॥ 6-00 గంటలకు : పాదర్తి విజయలక్ష్మి సిస్టర్స్ , గుడివాడ వారిచే భరతనాట్యం
రా॥ 7-00 గంటలకు : అభినయ నాట్యఅకాడమి, కె.జ్యోతి శిష్యబృందం వారిచే కూచిపూడి, జానపత నృత్యప్రదర్శన
రా॥ 8-30 గంటలకు : శ్రీకనక దుర్గాభవాని భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు: ఎమ్.రత్నకుమారి
రా॥ 9-00 గంటలకు : శ్రీ వాణి నాదస్వర బృందం వారిచే కచేరీ. నాదస్వర బ్రహ్మ : జి.కె.గణపతి
రా॥10-00 గంటలకు : శ్రీ విజయ నాట్యమండలివారిచే "సత్యహరిశ్చంద్ర" పౌరాణిక నాటకం
ఆర్గనైజరు: బంగారు కంకణ గ్రహీత పుప్పాల వీరాంజనేయులు

## ది. 24-2-2017 శుక్రవారం " మహాశివరాత్రి "

ఉ॥ 7-00 గంటలకు : సరస్వతి భక్తసమాజం,మందమరక గొల్లపాలెం. ఆర్గనైజరు : జి.అంజనాదేవి
ఉ॥ 8-00 గంటలకు : కాళీకృష్ణ భక్తసమాజం, వేముశ్రీనగర్. ఆర్గనైజరు : శీరం రామాంజనేయులు
ఉ॥ 9-00 గంటలకు : కాళీకృష్ణ భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : కె.కృష్ణకుమారి
ఉ॥ 10-00 గంటలకు : సత్య శ్రీనిజ, రేపల్లె వారిచే క్లాసికల్ డాన్స్
ఉ॥ 11-00 గంటలకు : శ్రీ వేంకటేశ్వర భక్తసమాజం, వక్కలగడ్డ. ఆర్గనైజరు : మోతుకూరి నారాయణమూర్తి
మ॥12-00 గంటలకు : శ్రీమన్నారాయణ భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : కోళ్ళ కనకదుర్గ
మ॥1-00 గంటలకు : శ్రీ అంకమ్మదేవర భక్తసమాజం, రావివారిపాలెం. ఆర్గనైజరు : పామర్తి నాంచారయ్య
మ॥2-00 గంటలకు : శ్రీ వేంకటేశ్వర భక్తసమాజం, మల్లాయిచిట్టూరు. ఆర్గనైజరు : సి.హెచ్.సాంబశివ
మ॥3-00 గంటలకు : నటరాజ భక్తసమాజం, పోట్రుమీద. ఆర్గనైజరు : పరిశె లక్ష్మి
మ॥4-00 గంటలకు : కదళీపుర భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : భుజంగరావు
సా॥5-00 గంటలకు : రాధాకృష్ణ భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : జి.సుబ్బమ్మ

| | |
|---|---|
| **ది. 24-2-2017** | **శుక్రవారం "మహాశివరాత్రి"** |
| సా॥6-00 గంటలకు | :సంజన బృందం వారిచే కూచిపూడి నాట్యప్రదర్శన |
| సా॥7-00 గంటలకు | :నాదస్వర విద్వాన్‌గారిచే నాదస్వరకచేరీ, పరిమత్స. ఆర్గనైజరు : జి.కుమారగణపతి |
| రా॥8-00 గంటలకు | :శ్రీ దుర్గానాగేశ్వర మురళీకృష్ణ కోలాటం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజరు : గోళ్ళ సత్యనారాయణ |
| రా॥9-00 గంటలకు | : రాజమండ్రి, విశాఖపట్నం, తణుకు,రెడ్డిపాలెం వారి కాంబినేషన్‌లో "పంచరత్నాలు" (5పౌరాణికనాటకాలు) |
| **ది. 25-2-2017** | **శనివారం రథోత్సవము** |
| ఉ॥ 8-00 గంటలకు | :వెంకటేశ్వర మహిళా భక్తసమాజం, బాదిరెడ్డిపల్లి ఆర్గనైజర్ : రావు నాగేశ్వరమ్మ |
| ఉ॥ 9-00 గంటలకు | :సాయికృష్ణ భక్తసమాజం, గొల్లపాలెం. ఆర్గనైజర్ : కొలుసు రాములమ్మ |
| ఉ॥ 10-00 గంటలకు | :గోపీకృష్ణ భక్తసమాజం, మోపిదేవి. |
| ఉ॥ 11-00 గంటలకు | :నాగసాయిరామ్ భక్తసమాజం, పెదప్రోలు. ఆర్గనైజర్ : సి.ఝాన్సీలక్ష్మి |
| మ॥12-00 గంటలకు | :శ్రీ రేణుకాదేవి భక్తసమాజం, కోసూరివారిపాలెం. ఆర్గనైజర్ : సనకా లక్ష్మీనాంచారయ్య |
| మ॥ 1-00 గంటలకు | :హరేరామ భక్తసమాజం, కుమ్మరిపాలెం. ఆర్గనైజర్ : రాజులపాటి రామలక్ష్మి |
| మ॥ 2-00 గంటలకు | :సప్తగిరీష్ భక్తసమాజం, వక్కలగడ్డ. ఆర్గనైజర్ : మోతుకూరి ఝాన్సీలక్ష్మి |
| మ॥ 3-00 గంటలకు | :అభయాంజనేయ భక్తసమాజం, రామానగర్. ఆర్గనైజర్ : కోటేశ్వరరావు |
| సా॥ 4-00 గంటలకు | :హరేరామ భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజర్ : గుమ్మడి నరసింహారావు |
| సా॥ 5-00 గంటలకు | :శ్రీ హరేరామ నాగ భక్తసమాజం, కుమ్మరిపాలెం. ఆర్గనైజర్ : జొన్న నాగమల్లెమ్మ |
| సా॥ 6-00 గంటలకు | :అభయాంజనేయ వేణుగోపాల భక్తసమాజం, పాపవినాశం. |
| రా॥ 9-00 గంటలకు | :ప॥గో॥జిల్లా పంజావేమవరం వారు సమర్పించు "చెంచులక్ష్మి" పౌరాణికనాటకం |

**ది. 26-2-2017 ఆదివారం**

ఉ॥ **11-00** గంటలకు : శ్రీ రామకృష్ణ భక్తసమాజం, లక్ష్మీపురం. ఆర్గనైజర్ : మామిళ్ళమ్మ

మ॥ **12-00** గంటలకు : సీతారామ భక్తసమాజం, టేకుపల్లి. ఆర్గనైజర్ : ఆకుల గంగాభవాని

మ॥ **1-00** గంటలకు : సీతారామ భక్తసమాజం, మంగళాపురం. ఆర్గనైజర్ : బసవమ్మ

మ॥ **2-00** గంటలకు : కాళీకృష్ణ భక్తసమాజం, అడపావారిపాలెం. ఆర్గనైజర్ : ఆళ్ళ కనకదుర్గ

మ॥ **3-00** గంటలకు : శ్రీసాయి భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజర్ : కె.అమ్మాజీ

సా॥ **4-00** గంటలకు : శ్రీ షిర్డిసాయిబాబా భక్తసమాజం, పెదకళ్ళేపల్లి. ఆర్గనైజర్ : కె.నాగరాజు

రా॥ **9-00** గంటలకు : సాంస్కృతిక కార్యక్రమము



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాదస్వర బృందం,మోపిదేవి

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర బ్యాండ్‌సమాజం,మోపిదేవి వారిచే

శ్రీ దుర్గానాగేశ్వర కనకతప్పిట్ల వాయిద్యాలతో

**శ్రీ స్వామివారి గ్రామోత్సవం**



## గమనిక

ఈ క్షేత్రం కృష్ణానది పరివాహక ప్రాంతములో ఉన్నది. విజయవాడకు 70 కి.మీ. దూరములో, మోపిదేవికి 7 కి.మీ. దూరంలో, శ్రీకాకుళం నకు 20 కి.మీ. దూరంలో హంసలదీవికి 30 కి.మీ. దూరంలో (సాగరసంగమం) కలదు

**గమనిక :**

ది. **24-2-2017** మహాశివరాత్రి నాడు శ్రీ అయ్యప్పస్వామి భక్తబృందం, పెదకళ్ళేపల్లి వారిచే **అన్నప్రసాద** కార్యక్రమము జరుగును. గురుస్వామి : ఆకిశెట్టి సుబ్రహ్మణ్యస్వామి.

**విజ్ఞప్తి :**

**పై కార్యక్రమములు సమయానుకూలంగా మార్పులు జరిగినయెడల**
**అది దైవానుజ్ఞచే జరిగినదని భావించండి**

**సూచన :**

శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వరుడుని తిలకించి ప్రజలు, భక్తులందరూ సకల నవగ్రహాది ఈతిబాధలను తొలగించుకొని స్వామివారి అనుగ్రహం పొందగలరు. స్వామిని దర్శించుకోవటం వలన సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. ఋణబాధలు తీరుతాయి. దీర్ఘకాల అనారోగ్యాలు తీరి సత్ఫలితాలను పొందుతారు

కదళీపుర వాసాయ - కైలాసాగ్రనివాసినే
పార్వతీ ప్రాణనాథాయ - నాగేశ్వరాయ మంగళం

**ఎమ్.శారదాకుమారి**
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారిణి
మరియు
అర్చక,ఆలయ సిబ్బంది

**ఆనువంశిక ధర్మకర్తలు**
(చల్లపల్లి రాజావారి వంశీయులు)



శ్రీమంతురాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్‌వారు

# శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వరస్వామివారు







కమలా ఆఫ్‌సెట్ ప్రింటర్స్, సెల్: 7730993999